# ఉత్సవసౌరభం

ఈ ఊరు వచ్చిన తర్వాత ఈ ప్రశ్న నన్ను నేను వేసుకోవడం ఎన్నో సారో లెక్క పెట్టుకోలేదు. లెక్క పెట్టి ఉంటే పదకొండో సారో, పన్నెండో సారో అయి ఉంటుంది. నాలోంచి మొలిచిన ఈ ప్రశ్న నన్ను ముల్లులా గుచ్చుతోంది. ఆ బాధలో లెక్క పెట్టే ప్రసక్తి రాలేదు. నా మనసులో తొలుస్తున్న మాటనే పదే పదే వీళ్ళూ అడుగుతున్నారు.

మళ్ళా రామం అంటున్నాడు "ఏమి ట్రా వీడు? ఉత్సాహం లేకపోవడమే కాదు. బొత్తిగా సినిక్‌లా అయిపోయాడు?"

ఈ మాటకి విజయసారధి నా వేపు చూసి ఒక చిత్రమయిన నవ్వు నవ్వాడు.

విజయసారధి నాకు మేనత్త కొడుకు. ప్రపంచం గుర్తించే అంశాల్లో చాలా అభివృద్ధి సాధించాడు. నన్ను చూసి నవ్విన నవ్వులో జాలి లాంటి అంశమేదో ఉన్నట్టు తోచింది నాకు. వెంటనే నాకు నవ్వొచ్చినా నాలోపలి ప్రశ్న మాత్రం అలాగే ఉండిపోయింది.

అవునా? నేను సినిక్‌నవుతున్నానా?

ఈ రెండు రోజులూ వీళ్ళు నన్ను, నా వైఖరిని భరించి చివరికి ఈ మాట అన్నా, నాలోనూ చిన్న అనుమానం మొదలయింది. అదీ ఈ రెండు రోజులుగా కాదు. దాదాపు చాలా నెలలుగా.

నాలో— ఆనందించే శక్తి పోయిందా? ఈ ప్రశ్నకి సమాధానం వెతుక్కుంటూ మా బావ సారధి ఇంటికి వచ్చి రెండురోజులయింది. రెండు రోజుల క్రితమే నా చిన్నప్పటి నేస్తం రామ్మూర్తికూడా ఇక్కడే ఉంటున్నట్టు చూసి ఎంతో ఆశ్చర్యపోయి— ఆనందపడిపోయాను.

వాళ్ళు నన్ను చాలా బాగా రిసీవ్ చేసుకున్నారు. ఇళ్ళ దగ్గర లేని ఆనందం, స్వేచ్ఛకోసం గెస్ట్ హౌస్‌లో ఉంచారు..

ఈ గెస్ట్‌హౌస్‌లో ఆ గోడ నుంచి ఈ గోడకు మెత్తటి తివాచీ... ఆకు పచ్చని గడ్డిలో కాలు పెడుతున్న అనుభూతిని కలిగిస్తూ చూడగానే ఒక్క క్షణం విస్మయం చెందాను.

కాని ఈ రెండు రోజులుగా మా సిగరెట్ల బూడిదని పీల్చుకున్న ఆ తివాసీని చూస్తుంటే అదొకలాంటి ఎలర్జీ.

ఆ చల్లని ఎయిర్ కండిషన్డ్ గదినుంచి బయటి కొస్తే ఆవరణ నిండా ఒకటే ఆకుపచ్చదనం, అనేక రకాల ముదురు, లేతలలో రకరకాల క్రోటన్లు—

ఆ క్రోటన్ ఆకుల వైచిత్రికి ఆశ్చర్యపడ్డాను. అన్ని రకాల క్రోటన్లు ఉంటాయని నాకు తెలీదు. అయితే వాటికి ఏటికీ ఒక్క పువ్వు కూడా లేదు. నాకు ఈ విషయం ఈ రెండు రోజులలోనూ తట్టింది.

మా బావ,చిన్నప్పటి నేస్తం కలిసి రాత్రిని మూడు నాలుగు మంచి సినిమాల వీడియో కేసెట్లతో తెల్లవార్చే సరికి నాకు రాత్రంతా నల్లుల బారి పడినట్టనిపించింది. బాగా తెల్లవారాక నిద్ర పట్టించుకున్నాను.

నల్లులు పాత వాళ్ళని కుట్టవంటారు. ఈ వేళ వస్తున్న సినిమాలకి వీళ్ళ చర్మం మొద్దుబారి పోయినట్టుంది. అంచేత వీటికి దూరంగా ఉన్న నేను—ఈ రక్తాలు పీలకడాన్ని ఎంజాయ్ చెయ్యలేకపోయాను.

ఇలా ఎన్నని చెప్పను? గంట గంటకీ నాలో మార్పు వచ్చింది. వాళ్ళు మెచ్చుకునే ప్రతీదీ నాకు వింతగా, చిరాగ్గా కనిపించడం మొదలయింది.

చివరికి వాళ్ళు నాకో, లేక నేనే వాళ్ళకో అర్థం కాలేదు. లేక నేనే నాకు అర్థం కావడం లేదా? అన్న సందేహంతో తిరిగి రైలు ఎక్కేను.

* * * *

"నా సందేహాన్ని ఎలాగ తీర్చుకోవడం? ఎవరిని అడిగి పోగొట్టుకోను? అని ఆలోచిస్తుండగా గుర్తొచ్చావు నువ్వు" అన్నాను... ఆ సాయంత్రం మిత్రుడు రాజారాంతో. ఉదయమే ఊళ్ళో దిగేను.

"నువ్వు 'సినిక్'కావడమేమిట్రా? బుద్ధిలేని వాళ్ళు. వాళ్ళు తీస్తున్న అర్థం లేని పరుగుతో వాళ్ళ గురించి వాళ్ళకే తెలీదు. ఎప్పుడైనా ఆ పరుగు ఆపి వెనక్కి ఒక్క సారి తిరిగి చూసుకుంటే తెలుస్తుంది. వాళ్ళేమిటో వాళ్ళకి. ఇక్కడికి ఎప్పుడూ రాడు తెలుసా! వచ్చినా ఒక గంటో, రెండు గంటలో ఉండి "పరమబోర్ రా ఇక్కడ. ఎలా ఉంటున్నావో గాని, అంటాడు నన్ను" అన్నాడు రాజారాం.

కానీ ఆ ఊరు అంటే నాకు నిత్యమల్లిపూలు గుర్తు వస్తాయి. రాత పలకలు గుర్తొస్తాయి. మాటలు నేర్పిన మైనగోరు పిట్టలు గుర్తొస్తాయి. రాజారాం కూడా గుర్తొస్తాడు. నాలో ఏదయినా మార్పు వస్తే ఇక్కడే తెలుస్తుంది. ఎక్కడా ఎవరూ చెప్పనివన్నీ ఇక్కణ్ణించే తెలుస్తాయి నాకు. అందుకే ఇంటికి కూడా వెళ్ళకుండా ఈ ఊరు వచ్చాను.

ఈ మాటలే వాడితో అన్నాను.

వాడు నవ్వేడు. చాలా మనోహరమైన నవ్వు అది.

"అలా పెద్ద చెరువు దాకా వెళ్ళి వద్దాం రా!" అని బయల్దేరదీశాడు.

లోపలికి వెళ్ళి పాంట్ వేసుకోడానికి లేవబో యాను. వాడు నా ఉద్దేశాన్ని కనిపెట్టి—

"ఒరే విశ్వా! ఈ ఊరు ఏమీ మారలేదురా!

మన చిన్నప్పుడెలా ఉందో, ఇప్పుడూ అలాగే ఉంది. ఇంకొక ఏభై ఏళ్ళు పోయినా ఏమీ మారదు. రా లుంగీ పంచెల తోనే వెళ్ళిపోదాం" అన్నాడు.

మార్పులేనిది ఊళ్ళోనే కాదు. రాజారాంలో కూడాను. చాలా హాయిగా లుంగీ పైకి మడిచి కట్టుకుని, ఆకు చెప్పులు వేసుకుని కబుర్లు చెప్పుకుంటూ బయల్దేరాం.

దార్లో ఒక్కొక్క సంఘటనా గుర్తు చేశాను.

"ఈ గుంటలు చూడరా! మన వారసులు వీటిని ఇలాగే పోషిస్తూ వస్తున్నారు" అన్నాడు.

ఆ శివాలయం పక్కనున్న మైదానం నిండా చిన్న చిన్న గోతులే. మేం గోళీలు ఆడినప్పటి గోతుల్లాగే మిగిలి ఉన్నాయి. ఈ గోళీల ఆటలో

[illegible]

వాడ్రేవు వీరలక్ష్మీదేవి

మా బావ సారధి ఎప్పుడూ ఓడిపోయి, ఉక్రోషంతో నన్ను నాలుగు బాదేసి పారిపోయేవాడు. వాడి నిక్కరు జేబులు ఎప్పుడూ గోళీలతో గలగలలాడుతూ ఉండేవి.

అనాలోచితంగా ఆగిపోయాను. నా కొడుక్కి గోళీల ఆట అంటే ఏమిటో తెలీదు. మూడు కర్రలు నిలబెట్టి, బంతి విసరడం ఒక్కటే ప్రపంచంలో కెల్లా గొప్ప విషయం అన్నట్టుంటాడు వాడు.

వాడు పెద్దవాడయ్యాక ఆ జ్ఞాపకమే వాడికి మధురంగా ఉంటుందేమో?

ఇప్పుడు నేను మళ్ళీ చిన్నప్పటిలా గోళీలు ఆడగలనా? అన్న ఊహ మెదలగానే నవ్వొచ్చింది. ఆడగలనో, లేదో కానీ ఆడాలని మాత్రం అనిపించలేదు.

కానీ ఆ చోటు చూస్తుంటే ఆ ఆట,ఆ ఉత్సాహం, ఆ లక్ష్యం, గెలుపు, ఓటమి అన్నీ మనసంతా నిండిపోయాయి. ఎంత ఆనందం ఆరోజుల్లో. అదంతా కళ్ళకు కట్టినట్టయింది.

''ఒకనాడు నేను నా గోళీలన్నీ ఓడిపోతే నువ్వు నాకు రెండు గోళీలు అప్పు ఇచ్చేవు. ఒకటి నీలంది. ఒకటి ఆకు పచ్చది.'' నిన్ననో, మొన్ననో జరిగినట్టు చెప్తున్నాడు వాడు.

''ఆ గోళీల మధ్యకి ఆ రంగు ఎలా వెళ్ళిందా అని ఎంతో ఆశ్చర్యంగా ఉండేది అప్పుడు నాకు'' అన్నాను.

''ఇప్పటికీ టెక్నికల్ గా దానికి కారణం నాకు స్పష్టంగా తెలియకపోయినా, ఈ రోజు ఆ ఆశ్చర్యం, కుతూహలం మాత్రం లేవు సుమా నాకు'' అని అన్నాను ఆలోచిస్తూనే.

నా మాటలు వాడినీ ఏవో ఆలోచనలలో పడేసినట్టున్నాయి... మౌనంగా నడవడం మొదలు పెట్టాడు.

'ఒరే! రాజు గుర్తుందిరా? రాజేశ్వరి...'' అని నేనే కదిపాను.

''రాజేశ్వరిని ఎవరు మర్చిపోతారు రా? రాజేశ్వరి మన బాల్యస్మృతికి పరిమళం. పరిమళం అని ఎందుకు అంటున్నానో చెప్తాను. రాత్రి అడుగు'' అన్నాడు.


చెరువు దగ్గరికి చేరాం. ఈ చెరువు చుట్టూ పురాతనమైన చింత చెట్లు. ఈ చెట్ల దట్టమైన నీడలోగోటీ బిళ్ళ ఆడుకున్నాము చిన్నప్పుడు. ప్రథమ యవ్వన దినాల్లో ఎప్పుడేనా ఇక్కడికి వస్తే నా భావోద్వేగాన్ని సేదదీర్చినట్టు ఉండేది ఈ చింతపూలు రాలిన దట్టమైన చింతనీడ.


''చింత నీడలా చెన్నంటే ఉంటుంది కదురా'' అన్నాను ఆ చెట్ల వేపు చూస్తూ.

''చింత అన్నదాన్ని మనసులోంచి తరిమెయ్యాలిరా. మధ్యాహ్న సూర్యుడిలా తేజోవంతంగా ఉండాలి మన ఆలోచన. అప్పుడు నీడ పడదు''

వీడు అలాగే ఉన్నాడన్నమాట అని మళ్ళీ అనుకున్నాను ఆ మాటలు విని. ఎప్పుడూ ఇంత బాగానూ మాట్లాడతాడు. అందుకే నాకు వీడు అంటే అంత ఇష్టం. మాటలే కాదు.. మనిషి కూడా అంతే.

''రాజేశ్వరి ఎలా ఉందిరా?'' అన్న ప్రశ్న మళ్ళీ నానోట్లోంచి రాబోయింది. రాత్రి.అన్నాడు కదా





అని గుర్తొచ్చి ఆగేను. చింతపూల మీంచి నడుచుకుంటూ వెళ్ళి గట్టుమీద కూర్చున్నాం. ఈ చెరువులో ప్రొద్దుట, సాయంత్రం ఈత కొట్టని రోజు ఉండేది కాదు. ఆ మాట పైకే అన్నాను.

"దిగుదామా?" అన్నాడు.

నవ్వుతూ అన్నాను "ఈత మర్చిపోలేదు గాని— వద్దురా. నా జ్ఞాపకం చెదిరిపోవడం నాకిష్టంలేదు. అయినా దిగి ఆ కలువలు కోసి ఎవరికి ఇవ్వాలి?" అన్నాను.

ఎర్ర కలువల చెరువు ఇది. ఒక్క తెల్ల కలువ కూడా ఉండదు. ఇదే దీని విలక్షణత.

"అవునూ వసంత ఎలా ఉంది? నీతో తీసుకురాలేదేం? సరదాగా కలిసి ఉండేవాళ్ళం కదా ఈ రెండు రోజులూ" అన్నాడు.

ఈ చింత పూల నీడన, చెరువు గట్టున కూచున్న నాపైన్నో ఒక్క మాటు వసంత వచ్చి పడింది. అల చిట్లినట్టయింది.


అవును వసంత.... వసంత మాధురి...

"ఆమెతో దెబ్బలాడే ఇలా బయల్దేరాను. ఏదయినా పరమార్థం దొరకబుచ్చుకుని రమ్మంది ఇంటికి" నవ్వుతూనే చెప్పున్నా, అదోకలాంటి నేదా నా మొహంలోకి రాకుండా ఉంచలేక పోయాను.

"అర్థానికేమీ లోటు లేదు కదా! అందుకని పరమార్థం కావలసి వచ్చిందేమో?" అని తేలికగా మాటలతో కొట్టెయ్యబోయాడు గానీ— నామొహం లో దొరకకూడనిది వాడికి దొరికిపోయింది. అయినా ఇంగితజ్ఞుడు. మాట మారుస్తూ—

"మాష్టారు లేరూ! మన లెక్కల మాష్టారు. రిటైర్ అయిపోయి ఈ ఊరే వచ్చి స్థిరపడిపోయారురా. ఒకసారి వాళ్ళ ఇంటికి వెళ్దాం పద" అంటూ లేచాడు.

నేనూ అయిష్టంగానే లేచాను. అక్కణ్ణించి కదుల్తూంటే, గొప్ప పెన్నిధానాన్ని నా చేతులారా వదిలేసుకుంటోన్నట్టుంది. ఆ బెంగ, బాధలతో



ఒక ఫోటో స్టూడియోలోకి ఒక కుర్రాడు గాబరాగా పరిగెత్తుకు వచ్చి 'మా నాన్నను వీధిలో ఆంబోతు తరుముకొస్తోంది' అన్నాడు.
'అయ్యో రామా—అయితే నేనేం చేసేది?'
'ఒక ఫిలిం రోల్ వస్తున ఇయ్యి ఫోటో తియ్యాలి'.

లేచి నడక మొదలు పెట్టాను.

ఈ మధ్య గుండెకి ఏ అనుభూతీ లేదు. ఉత్తబోలుగా అయిపోయింది. ఇప్పుడు ఈ బెంగ వల్ల కలిగిన మాధుర్యంతో, బాధ వల్ల బరువై నిండుగా తోస్తోంది.

నడుస్తుండగానే చీకట్లు మూగేయి మా చుట్టూ. ఊరు అంతా దూరానికి చిన్న చిన్న వెలుగు రంధ్రాలతో నిండి ఉంది.

"మన ఊరికి కరెంట్ వచ్చింది గానీ మూడు రోజుల కొకమాటు వచ్చి రెండు గంటలుండి మళ్ళీ పోతుంది. మళ్ళీ మూడు రోజులకే' అంటున్నాడు రాజారాం.

ఈ గుడ్డి వెలుతురు లోంచి పైకి చూస్తే కారణం చెప్తూ చుక్కలు మిలమిలా మెరిసిపోతున్నాయి.

మా ఇంటి వేపు తిరిగాను.

"ఒరేయ్ ! కాసేపు ఆ వీధి అరుగుల మీద కూచుని వెడదాం" అన్నాను.

అయిష్టంగానే వచ్చాడు. ఆ వీధిలో శిథిలమైపోయిన ఎత్తైన మట్టి అరుగుల మీద కూర్చున్నాం.

'ఈ వాకిట్లోనే పెద్ద పందిరి దానినిండా రాధా మనోహరం తీగ దట్టంగా అల్లుకుని పూలతో విరగపూసి ఉండేది కదూ!" అన్నాను. వాడికి ఆ జ్ఞాపకాలు ఇష్టంలేదు. ఈ నాటి ఈ శైథిల్యాన్ని భరించలేడు. మౌనంగా ఉండిపోయాడు. ఆ రాధా మనోహరాల సువాసనలోంచి ఏ ప్రేమగాథ గుర్తుకొచ్చి కలత పెట్టిందోగాని, నాకు ఆ పూలు ఆ నత్తైన ఎత్తైన పందిరి, ఆ నాటి వెన్నెల నీడల అరుగులు అన్నీ ఈ రోజు చూస్తున్నట్టే ఉన్నాయి నా స్మృతిలో. అవేవీ ఈరోజు కావాలని ఉండదు. నాకు ఆ జ్ఞాపకం చాలు... నన్ను తిరిగి మృదువుగా, పువ్వులా ఉంచుతుంది.

చిన్నప్పుడు మా నాన్న చావగొట్టేవాడు నన్ను. ఆ జ్ఞాపకమూ మరువలేదు నేను. అందుకే నా కొడుకుని ఎప్పుడూ కొట్టను.

ఈ మాటలే చెప్తుంటే, వాడు పరధ్యానంతో ఊ కొడుతూ ఉండగా ఇంటికి వచ్చేశాం.


* * * *

భోజనాలు చేసి రాత్రి ఆరుబయట మంచాలమీద పడుకున్నాం. బహుళ పంచమి వెన్నెల.

నేను ప్రపంచం మరిచి ఆకాశంలోకి చూస్తూ పడుకున్నాను. ఈ ఉదయం నుంచి నాఅస్థిత్వమే సంపూర్ణంగా మారిపోయినట్టు ఉంది. ఈ ఒళ్ళు... నా ఒళ్ళేనా? అనిపిస్తోంది. ప్రతి గాలి అలకీ పులకించిపోతోంది. ప్రతి చిన్న జ్ఞాపకానికీ చలించిపోతోంది. ఇదే ఇదే నాకు కావలసినది. జ్ఞాపకాలు కూడా మర్చిపోయేటంత మొద్దుబారిపోయిన ఒళ్ళు, మనసుతో వచ్చాను ఇక్కడికి. కానీ ఆ మంత్రం... ఆ మంత్రం ఏదో వసంతకి కూడా తెలిసి పోయినట్టుంది. అందుకే ఇలా తరిమింది నన్ను.

వసంత మాధురి... ఎన్ని పూలు పుయ్యాలి మనసునిండా ఈ పేరు వినగానే?! కానీ ఒక్క మొగలి పూవు తప్ప మరేవీ గుర్తు రావు.

పోలీసోళ్ళ రాందాసు — ఎ. వాణీసుబ్రమణ్యం.



## రచయిత్రి పరిచయం



పందొమ్మిది వందల ఏభై నాలుగులో పుట్టి, పదిహేనేళ్లుగా ఉపన్యాసక వృత్తిలో ఉన్న నేను, 79లో మొదటి కథ వ్రాసాను.

ఎక్కడైనా ఒక్క మంచి కథగానీ, కవితగానీ కనిపిస్తాయేమోననీ, ఒక్క మంచి సినిమా అయినా వస్తుందేమోనని ఓర్పుగా వెదుకుతూ, ఎదురుచూస్తూ, అప్పుడప్పుడు అదృష్టవశాత్తూ దొరికితే ఎంతో ఆనందిస్తూ ఉంటాను.

రిత్విక్ ఘటక్ నుంచి, విజయ మెహతా వరకూ సి.హెచ్.ఆత్మ నుంచి జేసుదాసు వరకూ, భవభూతి నుంచి పద్మరాజు గారి వరకూ ఆలోచననూ, అనుభూతినీ ప్రభావితం చేస్తుంటే కాలాన్ని గడుపుతూ ఉంటాను.

భావుకత మనసుని విశాలమూ, గంభీరమూ చెయ్యాలనీ, ఆలోచన పదునుగా మారుతూ బుద్ధిని వికసింపజెయ్యాలనీ, అలా జరగడానికి కారణమయ్యేదే సాహిత్యం అనీ నమ్ముతాను.

అతి స్వల్పకాలంలో ఇంత సాహిత్యాత్మకంగా మారిన 'ఉదయాన్ని' అభినందిస్తూ, దానికి 'కారకులైన వారిని' గౌరవిస్తూ, ఈ సందర్భంగా ఉదయానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

—వాడ్రేవు వీరలక్ష్మీదేవి

ఒకటే మత్తయిన సువాసన.

నా యవ్వనానికీ, వసంత మాధురితో పరిచయానికీ ఒక్కటే పోలిక సరిపోతుంది. అదే నిలవనివ్వని మత్తు. రెండింటిలోనూ హత్తుకున్నప్పుడల్లా అవే గుచ్చుకునే ముళ్ళు... ఆమె

మీద నా పిచ్చి ఇష్టమూ, నాతో సరిపడని ఆమె తత్వమూ, ఎలాగ ఈ సమన్వయం? "ఏదో మాయాలోకంలో ఉన్నట్టున్నావు. ఎన్ని సార్లు పిల్చినా వినపడడంలేదా?" చేత్తో తడుతూ అడిగాడు రాజారాం.

ఉలిక్కిపడ్డాను. అవును. ఆ మత్తు, ఈ మనసు ఇంత మెత్తనయిన క్షణంలో కలిగితే ఇంక ప్రపంచం తెలుస్తుందా నాకు? అనుకుంటూ,

"ఏదీ రాజేశ్వరి గురించి చెప్తానన్నావు" అన్నాను.

"రాజేశ్వరిని నువ్వు మర్చిపోలేదన్నమాట— అందరిలాగానూ"

"అందరూ అంటే?"

"మీ బావ, మిగిలిన మన మిత్ర బృందం"

"వాళ్ళ సంగతి వద్దులే"

"రాజేశ్వరికి మాత్రం మనం అందరమూ గుర్తే. అందరినీ అడిగింది పేరు పేరునా. మన ఊరు, ఇళ్ళు పూలమొక్కలు, చెరువు, నీలాగే చింత చెట్లు, నీడ, పూలు ఏ ఒక్కటీ వదల్లేదు. ఆఖరికి మనం పోటీలు పడి కోసి ఇచ్చిన ఎర్ర కలువలని కూడా"

రాజేశ్వరి అలాగే ఉండగలదని అనిపించింది నాకు.

"ఆ నవ్వితనమూ, ఆ మంచితనమూ, ఆ కలుపుగోలుతనమూ అన్నీ అలాగే ఉన్నాయి. ఏమీ మారలేదు"

"కానీ 'అతన్ని' చూస్తే మాత్రం క్రోటన్ మొక్కలా ఉన్నాడనుకో" క్రోటన్ మొక్క గబుక్కున నాకు, ఆ గెస్ట్ హౌస్‌లోని క్రోటన్ మొక్కలు గుర్తుకొచ్చాయి. ఏ అలరింపూ లేని ఆకు పచ్చని క్రోటన్ మొక్కలు అవి.

"ఆ ఇంట్లో 'అతను' ఏదోలా ఉండకూడని వాడిలా ఉన్నాడు. కాని రాజేశ్వరిని చూస్తుంటే ఆ తేడా గుర్తించని దానిలాగే పూర్వం లాగే ఉంది. చిన్నప్పటి వాళ్ళ ఇల్లు గుర్తుందా నీకు? అలాగే ఉంది ఆమె ఇల్లు"

అవును గుర్తుంది. తులసి కోటలో తెల్లని ఎర్రని నిత్యమల్లి మొక్కలుండేవి. అవి పూసినప్పుడు తులసి మొక్కకి ముత్యాల పగడాల దండ వేసినట్టుండేది. పెరడు నిండా చంద్రకాంత పువ్వులే.

పొద్దుటే బడికి రెండు జడలకీ కలిపి రాత్రి అల్లిన చంద్రకాంత దండ పెట్టుకుని వచ్చేది రాజేశ్వరి.

ఆ చామనఛాయ పాదాలకి వెండి పట్టీలతో, చంద్రకాంత పూలదండలతో, నా స్మృతిలోంచి ఇవతలకి వచ్చి ఈ వెన్నెల్లో ఈ మంచం అంచున కూచున్న రాజేశ్వరి ఎనిమిదేళ్ళ పిల్లలాగే ఉంది.

రాజేశ్వరి లాంటి వాళ్ళు జీవితంతో పోటీపడరు. ప్రపంచంలో పసివాళ్ళుగానే ఉండిపోతారు. వాళ్ళని ఏదీ తాకదు అనుకున్నాను.

నా చిన్నప్పటి మార్దవానికి, జీవకాంతితో మెరిసే పచ్చదనానికి, అది ఎన్నటికీ ఇంకిపోకుండా నాలో నిలవడానికీ కారణం ఆ రాజేశ్వరే.

కానీ ఆమెతో నాకు ప్రేమానుబంధం లేదు. మోహనరాగాన్ని అద్దే వయసులోది కూడా కాదు ఆ పరిచయం. కాని ఆమె జ్ఞాపకం చంద్రకాంత పువ్వంత మృదువైనది. ఇదే అనుభవం నీకీ ఉన్నట్టుంది. అందుకే బాల్యస్మృతికి పరిమళం అన్నాడు అనుకున్నాను.


"అన్నట్టు రాజేశ్వరి ఈ ఊళ్ళోనే ఉంది. ఇందాక అమ్మ చెప్తోంది. రేపు వెళ్దామా వాళ్ళింటికి?" అన్నాడు.

"చూద్దాంలే. పడుకో. నిద్దరొస్తోంది" అన్నాను. ఆవులించబోతూ అన్నాను కానీ రాజేశ్వరిని రేపు నేను కలవను. ఆమె నాకు ఎంత అపురూపమయినా సరే. నా బాల్యం లాగే, ఆమె కూడా నాకు స్మృతే. నా బాల్యపు జ్ఞాపకాలు నన్ను హత్తుతుంటే నేను ఎంత లైవ్‌లీగా జీవవంతంగా మారుతానో ఆమె జ్ఞాపకమూ అంతే.

నా బాల్య స్మృతి ఎంత గొప్పదయినా ఈ రోజు తిరిగి ఆ బాల్య చేష్టలు చేయాలని నాకు లేదు. తిరిగి ఆ బాల్యంలో ప్రవేశించాలని నాకు ఎంత మాత్రమూ లేదు.

యౌవనోత్సాహంతో ఉన్న ఈ ఒంటికి ఆ జ్ఞాపకాల స్పృహ చాలు. ఆ స్పృహ నన్ను తిరిగి పువ్వులా మృదువుగా ఉంచుతుంది. ఈ యౌవనం మొగలి ముళ్ళతో గుచ్చినా ఆ మత్తైన సువాసనే నాకు ఇష్టం.

వసంత మాధురి మీంచి వీచే గాలి మత్తులో హృదయం మొద్దుబారినా ఫర్వాలేదు. తిరిగి ఈ ప్రౌఢ యవ్వనాన్నే కాక, ఎండిన బొగడపూల పరిమళం లాగా వృద్ధాప్యాన్ని కూడా ఆహ్వానించగల శక్తిని నా బాల్యం నుంచే తెచ్చుకోగలను. ఈ ఆలోచనలోంచి వన దేవత సాక్షాత్కరించినట్టనిపించింది. ఆమె అనుగ్రహం లాంటి చల్లని వెన్నెల అంతటా ప్రసరించింది.



వేలం పాటలో ఓ సూర్యారావు ఎక్కువగా పాడి ఓ చిలకను కొని రూ. 116/- ఇచ్చి "ఈ చిలక మాట్లాడుతుందా?' అని అడిగాడు.
'ఇప్పటిదాకా వేలంలో పై పాట పాడింది ఎవరనుకుంటున్నావ్?' అంది చిలక